ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారము 26-4-1964

గడచిన రోజులు

(గతవారం తరువాయి)

(7)

క్రాలికట్ నుండి వచ్చిన ఒక యువకుడు మా పక్కగదిలో వుండేవాడని లోగడ ప్రస్తావించాను. ఆయన కాలేజీ పూర్వము ఇంగ్లీషు ప్రొఫెసరుగా వుండేవాడు. అవకాశం దొరికిందనుక అయన సహాయంతో షేక్స్పియర్ కాటకాలు కొద్దిగా అధ్యయనం చెయ్యడానికి ప్రయత్నించాను. "జూలియస్ సీజర్" "ఏజ్ యు లైకిట్" మొదలైనవి అధ్యయనం చేసినట్లుగుర్తు-వాటిలో పాత్రలగురించి వ్రాయమని అప్పుడప్పుడు మాకందరికీ పరీక్ష పెట్టేవారాయన. నేను వ్రాసిన వ్యాసాలు ఆయనకు నచ్చేవి. "మీరు వృత్తివల్ల డాక్టరైనా సాహిత్యం గురించి చక్కగా రాస్తున్నారు. పోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థుల స్థాయిలో రాస్తున్నారు" అనేవారు. ఆయన ప్రశంసకు నేను పుప్పొడ్డుబ్బు కాలేదు. కేవలం పుస్తక పరిజ్ఞానమేకాక కొంత ని స్వతమైన జీవితానుభవం వుండడం వలన మానవ మనస్తత్వ చిత్రణ అంత కష్టమనిపించేదికాదు. షేక్స్పియర్ పాత్రల చిత్రీకరణ, శీల స్వభావాలు అవగాహన అయినట్లే వుండేది. ఆ మాటకొస్తే ఆ పాత్రలైనా అర్థమయ్యేవిగాని కైలులోని కొందరు గాంధీ టోపీ షేక్స్పియర్ల భావాలు ప్రవర్తనలు మాత్రం పూహాతీతంగా వుండేవి.

ప్రొఫెసరుగారు అప్పుడప్పుడు గడ్డం పెంచేవారు. తలపూర్తిగా ముండనం చేయించేవారు. కైలులో ఎన్ని విశాలాలు పోతేమాత్రం అడిగేవారెవరు? అందుకే కైలు మంగలిషాపులో ఎప్పుడూ రద్దీగావుండేది. మా గదికి యివతలపక్క శ్రీ లక్ష్మారెడ్డి అనే కర్నూలు లాయరు పిల్లిగడ్డం పెంచేవాడు.

కైలులో వాకు సిగరెట్లు కాల్చే అలవాటుండేది. నిజానికి పొగతాగే అలవాటు పన్నెండవ ఏటనే ప్రారంభమైందని చెప్పాలి. అలవాటుగా కాకపోయినా అడపాదడపా బీడీలు, సిగరెట్లు కాలుస్తుండేవాడిని. పొడుంపట్టు వరకూ కూడ వుండేది. పొడుం మీద అభిమానం చిన్నప్పుడు మా యింటి పొరుగునవున్న ఆచార్యులవారి శుక్రూషవల్ల వచ్చింది. ఆయనకోసం పొగాకు కాల్చి నున్నమూ, నెయ్యూరకలిపి కుండ చిప్పలో కర్రతో నూరిపెట్టి కమ్మగా మొదట ఒక చిటికెడు పొడుం పీల్చేవాడిని. అయితే ఏదీ వ్యసనంగా పరిణమించలేదు. ప్రొఫెసరుగారికి నేను సిగరెట్లు కాల్చడం నచ్చలేదు. అలవాటు మానుకోలేకపోతే కనీసం మితంగా కాల్చమని ఒత్తిడి చేసేవాడు. అ బాధపడలేక సిగరెట్టుపెట్టె ఆయన స్వాధీనంలో వుంచేవాడిని రోజుమొత్తానికి మొదట్లో 5 సిగరెట్లు మంజూరయ్యేవి తర్వాత వాటిని సగానికి కత్తిరించి యిచ్చేవాడు.

జీవితంలో అదే విశేషం: నేనూ నా సిగరెట్లు వాటిమీద ఆయన అజమాయిషీ యిలా నిరంతరం ఆయనకుకూడ సిగరెట్లతో ఒక బాదరాయణ సంబంధం ఏర్పడేసరికి చివరకు సిగరెటు కాల్చాలనే వ్యామోహం ఆయనకు పట్టుకుంది రానురాను ఈ వ్యసనంలో నన్ను మించిపోయే స్థితికి వచ్చాడు. కైలు జీవితం అలాంటిది నిర్బంధ జీవితంలో మనిషి ఆలోచనలు పోకడలు రకరకాల పిల్లిమొగ్గలు వేస్తుంటాయి.

మానవుడి మనోనిబ్బరంలో, ప్రవృత్తిలో, వయసును బట్టి అవస్థాభేదాలనుబట్టి మార్పులు వస్తుంటాయి ఇరవయ్యోపడిలో వున్న ఆలోచనలు ముప్పయ్యోపడిలో వుండవు కాలం గడిచిన కొద్దీ అనుభవాలవల్లా. వాతావరణంవల్లా ఒకొక్కప్పుడు స్వీయ జీవితంలోని అవసరాలవల్లా మనిషిలో మార్పు లొస్తుంటాయి అలా మారిన సందర్భాలలో శ్రీ హెచ్. డి రాజాపరగారు ఆయన పూర్వపేరు మహాదేవప్పరాజా ఆయన తరచు వచ్చుతూ పోతూ చాలా తీపి జ్ఞాపకాలు 1939లో బొంబాయిలో ఎర్పాటైన అఖిలభారత రాజకీయాలు అక్కడ పోకిరీలకు చాలావని గుర్తించాడు. అటు తర్వాత మద్రాసువచ్చి చరిత్రాత్మకమైన మద్రాసుకుట్రకేసులో ముద్దాయి అయ్యాడు. 1945 తర్వాత క్రమంగా ఆయన దృష్టి రాజకీయ రంగం నుండి వ్యాపార రంగానికి మళ్ళింది ఒక ఇన్సూరెన్స్ కంపెనీ స్థాపించి శ్రీ ముత్తులింగ మొదలియారు ప్రముఖుల అండదండలతో వ్యాపారం వృద్ధిచేసి ఆర్థికంగా పుష్టిచెందాడు. 1941 నాటికి రాజకీయాలు పూర్తిగా వదిలివేశాడు. అయినా అంతర్యంలో కాంగ్రెసు అభిమాని గనుక పుష్కలంగా ధనం సంపాదించాడు గనుక, తృణమో పణమో వంస్థకూ, వ్యక్తులకూ ధనసహాయం చేస్తూండేవాడు. మద్రాసులో హిందీ ప్రచారసభకు వెనక 'బోగు' రోడ్డులో పెద్దభవనం కట్టి సంవత్సరాలతరబడి కోర్టులో చేరిపోయి అధికారుల దగ్గర పలుకుబడిని గూడ సంపాదించగల్గాడు.

కైలులో మాతో ఆయన ఒక విషయం ప్రస్తావనగా అంటూ వుండేవాడు. చిన్నప్పుడు వాళ్ళనాన్న తన జాతకం వ్రాయించాడట. అందులో కొన్ని ఘట్టాలలో "కారాగృహ ప్రాప్తి" అని

డాక్టర్ పి. తిరుమలరావు

జ్యోతిష్యులు వ్రాశారట. అనంతర జీవితంలో అదే ప్రకారం జరిగిందట. 1942 లో గూడ కైలుప్రాప్తి వుందని జాతకంలో వ్రాశారట. మాతో కైలులో వున్న నాటికి ఆయనకు ఉద్యమాల మీదకంటె వ్యాపారం మీదా, ధనార్జన మీదా ఎక్కువ వ్యామోహం వుండేది అసలే అయిదడుగుల రోజులు, అప్పటికే ఆయన సమృద్ధిగా ధనం ఆర్జించి అనేక సంస్థల్లో పెట్టుబడి పెట్టారు. అంచేత ఆయన మనస్సు అటూ యిటూ పూగిసలాడేది. స్వాతంత్ర్య పోరాటాల పట్ల ఆయన అభిమానం తగ్గలేదు. కాని స్వయంగా పాల్గొనాలనే అభిలాష మాత్రం హరించిపోయింది. నెలకు కనీసం పదివేల రూపాయలు లాభం వచ్చే కంట్రాక్టులు పోతున్నాయే - అని బాధపడేవాడు. అలాంటి ఘట్టాల్లో నేను ఆయనతో వాదనకు దిగేవాడిని. "ఇదే మిటి రాజా. నీ సామ్యవాద సిద్ధాంతాలన్నీ ఎక్కడకు పోయాయి? ఇప్పుడు నీకున్న ధనం దాలదా? ఇంకా ఆర్జించాలని ఎందుకు "కాపత్రయం?" అని అడిగేవాడిని. ఆయన "నీకు తెలియదు డాక్టర్! డబ్బు సంపాదనకూడా ఒక వ్యసనం లాంటిది. అది చేరినకొద్దీ ఇంకా పెంచాలనే తహతహ నిక్కువవుతుంది" అని జవాబు చెప్పేవాడు. అయితే తన నైతిక ప్రవర్తనకు కళంకం లేకుండా. ఆత్మగౌరవం చెడకుండా ఎలాగోలాగ జైలునుండి విడుదల కావాలని ఆయన కాపత్రయము. అందుకు ఒకటే మార్గము: డాక్టర్ల సహాయంద్వారానే అది సాధ్యం.

ఆయనకు ఒకరకమైన చర్మవ్యాధి వుండేది. చర్మవ్యాధులు ఒకంతట కుదరవుగదా! రోజూ డాక్టరు దగ్గరకు వెళ్ళి ఏవో మందులు తీసుకొనితద్వారా డాక్టరు రికార్డులోకి ఎక్కి వుండేవాడు క్రమంగా జైలు డాక్టరుచేత ఒకమాట అనిపించగల్గారు. ఆ చర్మవ్యాధికి మద్రాసులో తప్ప చికిత్సలేదు గనక తనను అక్కడకు మార్చడం అవసరం అనే సిఫార్సును సంపాదించగల్గారు. తత్ఫలితంగా ఆయనకు ఒకరోజు హఠాత్తుగా అధికారులు నెల్లూరునుండి మద్రాసు పెనిటెన్షియరీకి బదిలీ చేశారు. అక్కడాయనకు స్థానబలం ఎక్కువ రోజూ డాక్టర్లు వచ్చి చికిత్స చేస్తూండేవారు ఒక రోజున ఆయనకు హఠాత్తుగా జబ్బు చేయడంవలన ఆయనను విడిచిపెట్టవచ్చునని డాక్టర్లు సిఫారసు చెయ్యడంతో చివరకు అధికారులు జేపరకుగా విడుదల చేశారు.

అంత మాత్రాన ఆయన తీవ్రమైన జాతీయవాది, దేశభక్తుడూ కాడని మనం అనుకోకూడదు. ప్రత్యక్షంగా కాకపోయినా ఉద్యమంలో పాల్గొనకపోయినా ఉద్యమానికి లోటురాదనే అభిప్రాయానికి వచ్చాడు. దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత ఆయన దృష్టి మళ్ళీ రాజకీయాలవైపు మళ్లింది. కాని అతడు చిన్న తనపీఠం కాంగ్రెసు పార్టీలో లభించకపోవడంవల్ల నేమి, కాంగ్రెసు పోకడలు కొన్ని నచ్చకపోవడంవల్ల నేమి తనే వేరే ఒక రాజకీయపార్టీ స్థాపించాలనే అభిలాష ఆయనలో కలిగింది ఆ విధంగా ఏర్పడినదే "భారత రిపబ్లికన్ పార్టీ." దానికి ఆయనే అధ్యక్షుడు. ఒకసారి రాజ్యసభ సభ్యత్వాన్నికూడ అందుకోగలిగాడు 1956 ప్రారంభంలో ఆయనకు మరికొన్ని కొత్త ఆలోచనలు వచ్చాయి. రాజకీయ ప్రాబల్యానికి పత్రికా ప్రచురణ అవసరమనుకున్నారు. అంచేత తన చిరకాలమిత్రుడు శ్రీ ఖాసా సుబ్బారావుగారి "స్వతంత్ర" సంస్థకు ఇరోధికంగా పెట్టుబడిపెట్టి ఆ సంస్థను అభివృద్ధి చెయ్యడానికి ప్రయత్నం చేశారు. శ్రీ ఖాసా ఆ ధ్యర్యం క్రింద అప్పట్లో

(మిగతా 4వ పేజీలో)

టెలిగ్రాఫ్ నిర్మాత శామ్యూల్ మోర్స్

టెలిగ్రాఫ్ నిర్మాత శామ్యూల్ మోర్స్ జన్మదినం (ఏప్రిల్ 27) సందర్భంగా ఆయన ఈ సాధనాన్ని సృష్టించిన పద్ధతిని వివరించే ఈ వ్యాసం కుతూహలకరంగా ఉంటుంది —ఎడిటర్

లండన్ రాయల్ ఆర్ట్ అకాడమీలో చదువుతున్న ఇద్దరు అమెరికన్ యువకులు ఉదయమే పత్రికల్లో ఇంగ్లండు చేసిన నిర్ణయం గురించి చదివి ఒక్కసారిగా అరిచారు. "ఇక యుద్ధం రాదు" అని ఒకరికొకరు చెప్పుకొన్నారు. అమెరికన్ నౌకా వ్యాపారానికి వ్యతిరేకంగా చేసిన ఉత్తరువును బ్రిటన్ ఉపసంహరించుకొన్నది కాబట్టి ఇక బ్రిటన్ అమెరికాల మధ్య యుద్ధం రాదు అని సంతోషించారా ఇద్దరు.

కాని వారి సంతోషం అట్టే కాలం నిలవలేదు యుద్ధం ముంచుకు వచ్చింది. బ్రిటన్ నుంచి ఈ నిర్ణయపు వార్తను వాషింగ్టన్‌కు తీసుకు వెళ్లుతున్న నౌక ఇంకా దారిలో నేఉంది యుద్ధం మాత్రం ప్రారంభమైంది.

"అయ్యో. ఈ వార్త ఇక్కడ నుంచి వాషింగ్టన్‌కు శీఘ్రంగా చేరేమార్గం ఉంటే ఈ ప్రమాదం వచ్చేదికాదుగదా!" అని ఆ యువకు లిద్దరూ బాధ పడ్డారు

"ఫ్లం రాపోయ్ మన పనికి మనం పోదాము. ప్రపంచంలో చిటికలో వార్తలు చేరవేసే పని మనం చేయగల్గింది కాదు గదా!" అన్నాడా ఇద్దరిలో ఒకరు. అంతే, అంతటితో అతడా సంగతి మరచి పోయాడు.

మరి ఫ్లిన్ మాత్రం మరచిపోలేదు "ఆ వార్త శీఘ్రంగా వాషింగ్టన్ చేరి నట్లయితే" "ఆ వార్త శీఘ్రంగా..." ఈ మాటలు అతని హృదయంలో మారు మ్రోగుతూ ఉండిపోయాయి.

ఇది 1812 జూన్‌లో ఒక నాడు జరిగిన సంగతి.

ఈ ఫ్లిన్లే ఎవరో కాదు శామ్యూల్ ఫ్లిన్లే మోర్స్. ఆ తరువాత 8 సంవత్సరాలు తపస్సుచేశాడు. తపస్సుఫలించింది చివరకు ఒక అపూర్వ సాధనాన్ని సృష్టించాడు. "మనోవేగంతో" మాటలను ఎక్కడకైనా చేరవేయగల సాధనమది. అదే మొట్టమొదటి విద్యుదయస్కాంత తంతీ వార్తా వాహక సాధనం. దీనినే ఎలెక్ట్రో-మేగ్నెటిక్ టెలిగ్రాఫ్ అంటారు.

శామ్యూల్ ఫ్లిన్లే మోర్స్ 1791 ఏప్రిల్ 27న మేసచుసెట్సు రాష్ట్రంలో

సోహిందర్ ఎస్. రాణా

జన్మించాడు, తండ్రి ఒక మతాధికారి. ఇతనికి బాల్యం నుంచి కూడా కళలంటే మక్కువ ఎక్కువగా ఉండేది. "పదిహేనవ శతాబ్ది కళాసంపదను వెల్లడించగల కళాకారులలో ఒకణ్ణి కావాలి. నేనొక రేఫాయెల్, ఒక మైకేలేంజిలో, ఒక టషన్ కావాలి" అని కలలు కంటుండేవాడు. 1810 లో యేల్ యూనివర్సిటీలో పట్టభద్రుడైన పిమ్మట కళలు అభ్యసించటానికి ఇంగ్లండు వెళ్లాడు.

అక్కడుండగా నుంచి పేరు తెచ్చుకొన్నాడు. అతను సృష్టించిన పెయింటింగ్ లేస్ మృణ్మయ ప్రతిమకి ఎడెలీ అర్ట్స్ సొసైటీ వారి స్వర్ణ పతకం లభించింది "ది డైయింగ్ హెర్కులెస్", "ది జడ్జ్‌మెంట్ ఆఫ్ జూపిటర్" అని ఆయన నిర్మించిన రెండు చిత్రలేఖనాలు రాయల్ అకాడమీ చిత్రలేఖ ప్రదర్శనలలో పెట్ట

(మిగతా 4వ పేజీలో)

అ ఫల సంక్షేమ సంస్థ తరపున 2వేల మంది సుశిక్షితులైన వాలంటీర్లు రికార్డుచేయబడిన పాత్యగ్రంథాలను తయారు చేస్తున్నారు అమెరికాకాంగ్రెసు లైబ్రరీ ఉచితంగా ఇచ్చే యంత్రాలపై యీ పాత్యగ్రంథాలను అంధులకు వినిపించవచ్చు. 35 వేల ప్రతులతో 5500 టైటిల్స్‌గల ఒక ఉచిత లైబ్రరిని కూడా ఆర్. ఎఫ్. బి. నిర్వహిస్తోంది. ఆర్. ఎఫ్. బి లో పనిచేస్తున్న ఒక అంధ ఉద్యోగి. న్యూయార్కులోని ప్రధాన కేంద్రంలో రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యాన్ని ఫోటోలో చూడవచ్చు.

భారతదేశ స్వాతంత్ర్యానికి అనుకూలుడు లెనిన్

"లెనిన్ తన దేశమైన రష్యాలోనే గాక ప్రపంచ మంతటలోను కూడా ఒక గొప్ప ఇతిహాస పురుషుడై పోయాడు కాలం గడచినకొద్దీ ఆయన ఇంకా గొప్ప వాడౌతాడు పర్వతంలో పేరెన్నికగన్న కొద్దిమంది అమరజీవులలో నుఅయనఒకడైనవాడు." అక్టోబరు విప్లవ నాయకుడు, మొట్టమొదటి సోషలిస్టురాజ్య వ్యవస్థాపకుడు అయిన లెనిన్ గురించి క్లుప్తమైన దైనా అద్భుతమైన యీపత్రికంనను 1988లో శ్రీ నెహ్రూగారేశారు. ఈమాటలు దేశభక్తులైన భారతీయులకు, ప్రత్యేకించి స్వాతంత్ర్య పోరాటంలో ముందున్నవారికి, లెనిన్ పట్ల వున్న విశేష గౌరవాన్ని, అభిమానాన్ని స్పష్టంగా పత్రికలింబిస్తాయి. బోల్షివిక్కుల పోరాట వద్ధతులతో ఏకీభవించక పోయినప్పటికీ, మహాత్మా గాంధీ కూడా, లెనిన్‌కు, ఇతర బోల్షివిక్కులకు వున్న స్వార్థత్యాగాన్ని విప్లవపట్ల శ్రద్ధాసక్తులను చూచి ఎంతో ముగ్ధులయ్యారు. 1928లో ఆయనిలా వ్రాశారు: "..... బోల్షివిక్ అశయం వెనుక అసంఖ్యాకక్రీస్తు, పురుషుల అతి పరిశుద్ధమైన త్యాగం వుంది, ఆ ఆశయంకోసం వారు తమ సర్వస్వాన్ని అర్పించారు లెనిన్ లాంటి మహాత్ముల త్యాగాలచే పునీతమైన ఆశయం వృథా కాజాలదు."

లెనినిజం, లెనిన్ ఉపదేశాలు, ఆయన జీవితం, బ్రిటిష్ సామ్రాజ్య వాదపు పశుబలానికి వ్యతిరేకంగా భారతప్రజలు సాగించిన స్వాతంత్ర్య పోరాటంపై తక్కువ ప్రభావాన్నేమీ కలిగించలేదు. భారతీయ విప్లవకారులకు 1920వ, 30వదశాబ్దాలలో నిఖార్సైన సామ్రాజ్యవాద వ్యతిరేక కాంగ్రెసు నాయకులకు, లెనిన్ ఒకగొప్ప స్వాతంత్ర్య యోధుడుగాను, మహా పజా నాయకుడుగానుమహత్తర ప్రపంచ విప్లవవాదిగానుకనిపించాడు. రామోలోలావర్ణించినట్లుగా, లెనిన్ వారు ఈ శతాబ్దంలో కల్లా అత్యంత ఘనుడైన కార్యవాది, అదే సమయంలో అత్యంతస్వార్థత్యాగిగాను పరిగణించారు.

సెథారి, అత్యుత్తమతరగతికి చెందిన విప్లవవాది, గొప్ప మానవతావాది, ప్రపంచ శ్రామిక వర్గ నాయకుడు అయిన లెనిన్, ఎల్లప్పుడూ కాలపరిణామాలను కనిపెట్టుతూ వుండేవాడు. పాశ్చాత్యదేశాలలో ముఖ్యంగా భారతదేశంలో వచ్చే ఆర్థిక, సాంఘిక పరిణామాలనుప్రత్యేక శ్రద్ధతో పరిశీలించుతూ వుండేవాడు. వలస పరిపాలనను, 'అసియా ప్రజల స్వాతంత్ర్య పోరాటాలను గురించి ఆయన చేసిన పరిశీలనలన్నింటిలోను తరచు భారత దేశంలోని పరిస్థితిని గురించిదిడదవారిస్తూ వుండేవాడు భారత దేశంలో జరిగే సంఘటనలను గురించి ఆయన ఇచ్చిన ఉపన్యాసాలు చేసిన రచనలు భారత ప్రజల పట్ల గాఢమైన సానుభూతితో నిండివుండేవి. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే అంతర్జాతీయ పోరాటంలో భారత, స్వాతంత్ర్య పోరాటపుపాత్రపై ఆయనకున్న ఘనమైన అభిప్రాయం వాటిలో ప్రతిబింబిస్తూ వుండేది

1900 సంవత్సరంలో పశ్చిమరాజ్యాలవారి వలస విధానాన్ని గురించి "ఇస్క్రా" పత్రికలో వ్రాస్తూ లెనిన్ ఇలా వివరించారు: "పెట్టుబడి దారీ పరిశ్రమలు త్వరితంగా అభివృద్ధి అవుతున్న పశ్చిమ దేశమూ అతి త్వరలోనే వలస దేశాల కోసం వెతకడం ప్రారంభిస్తుంది అంటే, పారిశ్రామికంగా బాగా వెనుకబడి వుండి, తమదేశాలలో ఉత్పత్తి అయిన పారిశ్రామికసరకులను ఎక్కువ లాభాలకు అమ్ముకోవాలికి వీలుగా వుండే దేశాల కోసం వెతకడం ఆరంభిస్తారు. ఈపెట్టుబడిదారీ ముఠాల లాభాల కోసమే బూర్జువాపశ్చిమరాష్ట్రాలు అంతులేని యుద్ధాలను కొనసాగిస్తున్నాయి. కోట్లకొలది పజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారు. వలస దేశ ప్రజలను దారిద్ర్యంలోకి, నిరుద్యోగంలోకి తిరుగుబాటులోకి తోస్తున్నారు. బ్రిటిష్ పశ్చిమదేశ వ్యతిరేకంగా జరిగిన భారత పజాతిరుగుబాటును (1857తిరుగుబాటు) గాని, ప్రస్తుతం బ్రిటన్ జరుపుతూన్న బోయరు యుద్ధాన్ని గాని గుర్తుకు తెచ్చుకోండి. ఈ సందర్భంలో ప్రత్యేకించి గమనించ వలసిన విషయం. లెనిన్ తన సమాజ ప్రాధాన్యతతో, 1857-59 సంవత్సరాల మధ్య భారతదేశంలో జరిగిన తిరుగుబాటుకు ప్రధానమైన కారణం భారత ప్రజలపై కొనసాగింపబడుతున్న వలస దోపిడియే అని వేలెత్తి చూపాడు. అంతేగాక, 1857లో జరిగిన భారత సిపాయీల తిరుగుబాటును. ఎవరో కొద్దిమంది సిపాయీలు సాగించిన తిరుగుబాటుగా ఆయన భావించలేదు. భారతదేశ ప్రజలందరూ సాగించిన తిరుగుబాటుగా పరగణించారు.

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను గురించి శ్రద్ధగా తెలుసుకొన్నవారికి 1906-7 ఆ ప్రాంతంలో పారిస్‌లో వున్నరష్యన్ విప్లవ ప్రవాసులలో భారతదేశ భక్తులకు సంబంధాలుండేవన్న విషయం తెలిసే వుంటుంది. ఈవిషయాన్ని రష్యన్ సోషల్ డెమోక్రాటిక్ లేబరుపార్టి (బోల్షివిక్) సభ్యుడైన ఎమ్. పావ్లోవిచ్ "విప్లవ రాయా చిత్రాలు" అను పేరుతో వ్రాసిన పూర్వస్మృతులలో ప్రచురపడింది. 1907 తొలిరష్యాను విడిచి పరదేశాలకు పోయి 1908 పారిస్‌లో నివాసమేర్పరుచుకొన్న లెనిన్, 1907 స్టట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు మహాసభకు భారతీయులు కూడా వచ్చారని ఆ వ్యాసంలో పేర్కొన్నారు వారిలో పజాభ్యుదయ మహిళామణి మేడమ్ కామా

(మిగతా 6వ పేజీలో)

రంజన్ గుప్త

పెద్దకథ:

సుభద్రా కళ్యాణం

"ఎప్పుడు?" బాలమ్మగారు ఆశ్చర్యంగా అడిగింది!

"నిన్నట! యిందాక ఎవరో అంటే నమ్మలా! మా యింటాయనమాట అమాంతం చెప్పాడింద్రాక!"

"ఏమిటో! కాలం. కాలం తీరుగా లేదు నర్సమ్మా! లేకపోతే పెళ్ళయి యింకా వాకిలికి కట్టిన తోరణపూలు వాడకముందే .... ఏమిటీ అఘాయిత్యం?" బాలమ్మ గారికి వంటి మీద కాళ్ళు చెల్లిపోకినట్లయింది

"అయినా బాలమ్మా! అంత యిష్టం లేని పెళ్ళి చెయ్యటం మంచిదిగాదులే! ఆ పిల్ల ఈ పెళ్ళికి ముహూర్తం నిశ్చయించు కున్నప్పట్నుంచీ వెక్కిళ్లోరూ పాడుకుంటూనే వుంది విన్నవాళ్ళేరి? యిప్పుడేమైంది? నూరేళ్ళ జీవితం బుగ్గిపాలు చేసుకుని, పద్దెనిమిదేళ్ళకే ఎటూ గాకుండా పోయింది పైగా ఎంత అప్రతిష్ట! ....ఫలానావాళ్ళ పిల్ల... యిలా అయిందన్న అపవాదు, తరాలు మారినా పోదుగదా?"

"రాత! రాత వర్సమ్మా! అలాగున అజీవుడికీ వ్రాసిపెట్టాడు దేవుడు! మానవ మాత్రులం మనం తప్పించ గలమా?"

"ఏమిటో? బ్రహ్మలిఖితమనీ, అదనీ యిదనీ అనుకోవటమేగానీ మన చేతల్లో చేసేదేరాతల్లోవుంటుందే" ....ఏదేమైనా ఆపిల్లఅంత తెగింపు చెయ్యటం మంచిది గాదు!

బాలమ్మగారు మాట్లాడలేదు. ఆమె దవలలే సున్నిత హృదయం. బాలమ్మగారికి ఆపిల్లే కళ్ళముందు మెదలసాగింది ఏవేవో ఆలోచనలు నీటిలో చేపల్లా, ఆమె హృదయకుహరంలో తిరగలుగా సాసాగాయి.

"....పెళ్ళయింది. యిహ తప్పేదేముంది? కాళికట్టిన వాడే దేవుడు. యిష్టం లేకపోయినా కష్టమే అయినా భరించాలి! ఫలానా వాడి భార్య అన్న ముద్ర చెరిపెయ్యలేంగా పదినా!"

బాలమ్మగారి మనసక్కడలేదు. ఆ విషయం, గ్రహించిన నర్సమ్మ లేచి వెడుతూ నీమనసు ఎక్కడో వున్నట్లుంది! వస్తా పంచెకనవుర్జాలి!" అని వెళ్ళింది.

బాలమ్మగారు మొత్తబాదుకుని, స్తబ్దుగా కూర్చుండి పోయింది.

వాకిలి దీపం పెట్టటానికొచ్చిన సుభద్రతల్లి పరధ్యానంగా ఉండటంగమనించి. "అమ్మా!... అలావున్నావేం?" అని పలకరించింది.

"ఏంలే లే....అత్తయ్య వంటపూర్తయిందా?"

"లేదు!"

అత్తయ్యా మనసుభద్ర పెళ్ళి భాయ పర్చుకున్నారుట! బంగారయ్యకు మావయ్యగుంటూర్లోకనుపించి చెప్పారు సుబ్బలక్ష్మి పానకపులిందె అరుగుమీద దించి. ఆశ్చర్య పోయి చూస్తున్న బాలమ్మ గారితో, "నిజం అత్తయ్య అవనండి.

"ఏమిటో సుబ్బులూ.అనుకుంటూనే వున్నా....ఎందుకో వామనసులో ఈ సంబంధం భాయపడుతుందనే వుంది. నాకు కాళ్లాడటం లేదు. అసలింతకూ ఆయన లగ్నంఎప్పుడు పెట్టుకొన్నారో ఏమిటో. యింతవరకు పెళ్ళి చేద్దామనుకోవటమేగానీ ఆప్రయత్నంలో నే లేము పదినాలుగుటూఆపుమేఘులమీదవంటగది కొరికి వేస్తాడో!"

సుభద్ర చిరుకోపం ప్రదర్శిస్తూ, "యిలా అయితే వేనవలు మాట్లాడను తెలుసా? అనంది.

"అదెలాగూ నిజం! మీ ఆయనతో తడంతీరిక లేకండా ఆయన్ని వేధించుకు తినవూ!"

నీఅంత గాదులే!"

ఇద్దరూ జతకలిపి నవ్వుకున్నారు!

వంట చేస్తూ వచ్చే సిన జానికమ్మగారు!....అంటే సుభద్ర మేనత్త. "ఏమిటే-అప్పుడే చిట్టి తల్లిని పీడిపిస్తున్నావ్! మరినూ! నాల్గు రోజులు పోతే అదీ నీ అంత గడుసుదౌతుందిలే సుబ్బులూ!" అని. "మా అమ్మకు అప్పుడే పెళ్లికళొచ్చింది!" అది మురిసిపోయింది.

అంతలోనే పొయ్యిమీద పోపుమాడిన వాసనవరవటంతో, తిరుగుటపాలో వంటిల్లు చేరుకున్నారు!

బాలమ్మగారు, పొయ్యే సుబ్బలక్ష్మితో అపి "చూడవే సుబ్బులూ! మీ ఆయనతోనే చెబుతాను. ఈవాల్గు రోజులు యిక్కడేవుండాలి నువ్వు-అప్పడాలూ, వడియాలు, కుంకుంబ్లు, పసుపు-చాలా వున్నయ్-మా అమ్మ మర్చిపోకు!" అని గడ్డం పట్టుకు మరి చెప్పింది.

"మేం మొగపెళ్లి వాళ్ళంగా అత్తయ్య!"

"అబ్బ!వుండవేగడుసుదవంనువ్వూను! మామ్మ మర్చిపోకు" అనిమరీ చెప్పింది!

సుభద్ర అద్దం చూసుకుంది! రోజూ చూసుకునే ముఖమేఅయినా, ఎందుకో మరీ ముద్దొచ్చేలా వుంది ఆమెకే! అద మెడకు చుట్టుకుని, మునివంటితో పెదమను అదుపు చేస్తూనూ, ఆ దర్పంలో చూసుకుంది! అయినా ఏమిటో తనలో క్రొత్తదనం వచ్చినదే. అని ఆశ్చర్య పోయింది!

క్రొత్త పెళ్ళికూతురైంది సుభద్ర!

జీతగాడు ఎద్దుల్ని బీడునుంచి తోలుకొచ్చి. గాటకట్టేసి మేతవేసి. చావిడిలో కొచ్చేవేళయినాపెంకటేశ్వర్లు....అప్పటికింకా యింటికి రాలా!

బాలమ్మగారు,జానికమ్మగారు చావిడిలో కూర్చునిమాట్లాడు కుంటున్నారు సుభద్ర పెళ్ళిగురించే?

సుబ్బడు అరుగుమూల కూర్చునిచుట్ట అంటించుకుని, "అయ్యగారొచ్చారమ్మా! సుభద్రమ్మగారి పెళ్ళియినయం మాట్లాడు కుంటారు!" అనన్నాడు;

"లేదు రా! కాంబూలాలు పుచ్చుకున్నారుట బంగారయ్యకి కనుపించి, చెప్పారుట గుంటూర్లో! త్వరగా పెళ్ళి అన్నంతినిలా తెల్లారి పూరికెళ్లాల్సిస్తుందేమో!"

"పందుకమ్మగారు!"

"కోడల్ని తీసుకురాకొద్దుట్రా! యిక్కడ పనీ పాటా అన్నీ తెలుల్దూ!"....బాలమ్మగారు మళ్ళీ జానకమ్మ గారిలోమాట్లాడ్డారు.

సుబ్బుడులేచిచీకట్లోదాకెళుక్కుంటు సాగిపెళ్లాడు యింటివేపు!

వెంకటేశ్వర్లు పొలాన్నుంచి యింటికొచ్చే సరికి పూరు మాటు మడగింది.

అప్పటికి సుభద్ర, జానికమ్మగారు భోంచేసి పడుకున్నారు. కొడుకొచ్చాం బాలమ్మగారు మాత్రంకనిపెట్టుకుకూర్చున్నారు.

వెంకటేశ్వర్లు స్నానం చేసి, గొడ్డుగోదాను పరామర్శించి చిన్న జీతగాడి చేత దూడల కూ, ఎడ్లకూ, మేత వేయించి అన్నానికి వచ్చేవరకి పడ్డించిన పదార్థాలు చల్లారిపొయ్యాయి.

"అయినా ఏమిట్రా! యింతరాత్రి దాకా చేలంట, గట్లెంట తిరక్కపోతే పెందరాళే యింటికి రారాదుట్రా! చూడు అన్నీ చల్లారి పొయినాయి!" అని ప్రారంభించింది.

వెంకటేశ్వర్లు వంచిన తల ఎత్తకుండా, అన్నంతినసాగాడు!

ప్రక్కనే పీట పాల్చుకుని ఎప్పుడేం కావాలో వడ్డించ సాగింది బాలమ్మగారు! లాంతరు పట్టి పెద్దదిచేసి.

"ప్రొద్దుగూకులూ ఆ ఎండకు కాగుతావు! నీకంత ఖర్మేంరా: యింతమంది జీతగాళ్లున్నారు. పనివాళ్లున్నారు.... ఏమిటో! రేపెళ్ళి వసంతను తీసుకరా! సుభద్ర పెళ్ళి భాయవరిచారుట! పెళ్ళి కూడ చాలా రోజులైంది! పెళ్లి తతులాయె!" అనింది పెరుగు వడ్డిస్తూ!

"వస్తుందా!... నా కేనమ్మకంలేదు!" అన్నాడు వెంకటేశ్వర్లు. తీక్ష్ణ పాటాన్ని చేసే పురుగుల్ని చూస్తు!

రాకేం కేస్తుంది! పిచ్చితల్లికి తలిక లోపం! అంత! నువ్వెళ్లి తీసుకురా ఏను గెక్కిన సంత సంబర పడుకుంది. పాపేం

(మిగతా 5వ పేజీలో)

పారిశ్రామిక వాడల ప్రాధాన్యం

పరిశ్రమల పురోభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని, సౌకర్యాలను కల్పించడమే పారిశ్రామికవాడల కార్యక్రమం ప్రధానలక్ష్యం, నీరు, విద్యుచ్ఛక్తి. ఆవిరి, రవాణా, బ్యాంకింగు, తపాలా కార్యాలయాలు, బ్యాంటీన్లు, ప్రథమచికిత్స, కావలా సౌకర్యాలు గల స్థలాలను సమకూర్చి పెడతారు. దీనికి తోడు అనేకపరిశ్రమలు ఒకచోట నెలకొనడం, ఉమ్మడిగా మరమ్మతు మొదలైన ఏర్పాట్లను చేసుకోడం, ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టడం, పరస్పర సహాయ సహకారాలను పొందడంమొదలైన అనేక ప్రయోజనాలుంటాయి.

క్రిక్కిరిసిన ప్రాంతాలనుంచి పరిశ్రమలను విశాలమైనచోట్లకు తరలించడానికి కూడా ఈ పారిశ్రామికవాడలుతోడ్పడతాయి. వెనకబడ్డ ప్రాంతాలలో పారిశ్రామికవాడలు పారిశ్రామిక కార్యకలాపాలకు కేంద్రాలుగా, ప్రాం

సుభద్రా కళ్యాణం

(8వ పేజీ తరువాయి)

టప్పుడు ఒక్కతే వెళ్లింది!"

"తిరిక లేదమ్మా! మెరవకాయలు కళ్ళంలో వున్నాయి! పైర తొన్న కొయ్యాలి! పైగా పెళ్లి అయేసే గూడ వూరికల్తె ఎలా!" అనన్నాడు చెయ్యి కడుక్కోటానికి బొడ్లోకెడుతూ!

బాలమ్మగారికి వెంకటేశ్వర్ల గురించే చింత! తనకు తోచింది తప్ప మరో ఆలోచన లేదు వెంకటేశ్వర్లకు అదే సుతరామూ గిట్టదు వసంతకు!

"సుంచినీళ్లు కావాలా!" అని అడిగింది కొడుకుని!

"వద్దులే! నువ్వు భోజనం చెయ్యి!" అని చావిడిలోకెళ్లాడు వెంకటేశ్వర్లు!

బాలమ్మగారు వెంకటేశ్వర్లను గురించేఆలోచనలో వుండిపోయింది!

క్రిందపారి వసంతను పుట్టింటికి తీసుకెళ్ళటానికి తండ్రి వస్తే వసలు వత్తిడిగా వున్నాయి తర్వాత తీసుకెళుదురుగానీ అనిచెప్పి పంపాడు వెంకటేశ్వర్లు!

మరి శేఖరంగారూ మాట్లాడలేదు. వసంత గూడ భర్త గుణం తెలిసి వూరుకుంది అయితే రమణయ్యగారు వూరుకోలేదు.

"అంత అది చేస్తేగాని తిరని వస్లేం వున్నాయి! తిసికెళ్లండి బావగారూ!" అనన్నారు; కొడుకు వినేట్లుగా!

కానీ వెంకటేశ్వర్లు వినీఅ వున నీ కాదనకుండా వెళ్లిపోయినాడు తండ్రి సముఖంలోంచి!

అది అంగీకారమో, కాదో తెలియదు మరి!

కానీ శేఖరంగారువసంతను తీసికెళ్ళకుండానే వెళ్ళారు.

ఆయన వెళ్లేప్పుడు బాలమ్మగారు, "అన్నయ్యగారు తీరిక చిక్కంగానే వాడే వచ్చి దిగ బెడతాడులేండి" అనంది!

అదే నమ్మకంతో వెళ్లారు శేఖరంగారు.

తీరా ఎవ్వాళ్లకు, కూతురు అల్లుడు రాకపోవటంతో శేఖరంగారు ఉత్తరం వ్రాశారు. త్వరలో అమ్మాయిని పంపవల్సిందిగా.

వెంకటేశ్వర్లు అప్పుడు మాట్లాడలా!

"వెళ్లితే వెళ్లు! నాకు రావటానికి తీరదేమో! కాకేక్కిస్తాను!" అని మాత్రం అన్నాడు, వసంతతో, తీరా ప్రయాణం సంగతి ఎత్తనానే!

ఆ రాత్రంతా వసంతకు నిద్ర రానే లేదు. భర్తను అర్థంచేసుకోవటమెలాగో యింటరు పరీక్ష మొదటిసారే ప్యాసయిన వసంతకు అర్థంకాలా!

నిద్రలేకపోవటంతో కళ్లు ఎర్రబడి, మొహం వసివాడి వుండటంతో బాలమ్మగారు రమణయ్యగారి చెవిన వేసింది. "కోడలు మనసు ఆదోలాగైందిగా మాలు, కళ్లు ఉబ్బి ఎట్టబడి వున్నాయి! మీరయినా బుద్ధావతారంలా కూర్చోకపోతే వాడ్ని పిలిచి నాలుగు చివాట్లెయ్యరాదూ"?

"చెట్టంత వాడయినాడు వాడు! ఆ పరోక్షం యింగిత జ్ఞానం లేకపోతే నేనంటుకు పరువుపోగొట్టుకోవటము తప్ప ప్రయోజనమేముంది! నువ్వేచెప్పు ఆ బుద్ధేదో కొడుక్కి" అని చక్కా పోయినాడు రమణయ్యగారు!

"నా మాట లెక్కలే" పోబట్టే మిమ్మల్ని చెప్పమనటం!" అనన్న ఆమె మాటలు వినబడేంతలోనే ఆయన పిడికిలికర్రుళ్ళలయారు.

"ఆయన కొడుగ్గదూ! పోలిక లెక్కడికి పోతయ్!" అనుకునింది!

ఏ తావా తా. రమణయ్యగారే, వసంతను తీసుకు పుట్టింటి దగ్గరదిగబిడిచి వొచ్చాడు!

అప్పుడు వసంతకు కోపమొచ్చిందని బాలమ్మగారు గ్రహించుకుంది.

"తీరా తీసుకురావాల్సి వచ్చినప్పుడు గూడా వెళ్లకపోతే, దాని మనసు మరిచిన్న బుచ్చుకోదూ" అనుకుంది బాలమ్మగారు.

గిన్నెలు అవీ పర్ది, తలుపులన్నీ వేసుకుని బాలమ్మగారు మంచంమీద వాలేసరికి అంతా- సుభద్ర- జానికమ్మ పదిన- వెంకటేశ్వర్లూ నిద్రలో మునిగిపొయ్యారు.

"రెండోవాడూ, కోడలూ ఎప్పటికొస్తారో! ఈయన కబురుచేస్తే మంచిదే సెలవపెట్టి, మూడ్రోజులు ఢిల్లీ నుంచి యీ కుగ్రామం చేరేసరికి పెళ్లి దగ్గరికే వస్తుంది! అనుకుంది, కళ్లు నిద్ర బరువుకు వాలుతుండగా!

ఎద్దుల మెళ్లో గంటల మోతా, పొలాల్లో, కాపలావాళ్ల కేకలూ, ఎక్కడో కుక్క మొరుగుతున్న అరుపూ, విటూ తెల్లవారి పెందరాళే లేచి పెళ్లి పన్లు మొదలెట్టాలి అనుకుంటూ నిద్రలో వాలిపోయింది బాలమ్మగారు!

బాకలి అంజాయి అరుగానుకుని కూర్చున్నాడు! దిగచెమటలు కారుతుంటే తలపాగావిప్పి మొహం తుడుచుకున్నాడు.

"అయితే సుభద్ర పెళ్లి లగ్నాలు పెట్టుకున్నారన్న మాట!"

"అవునండీ! నిన్న మా పిటాల అయ్యగారు గుంటూర్నుండి వచ్చారుండి! పొద్దుటే నేనిలా వచ్చానుండి," అంజాయి బయట ఎండను పరకాయించి "అబ్బ! ఏం ఎండమ్మగారూ! తల్లిరగేసింది! కానిని మంచి నీళ్ళిప్పించమ్మా మజ్జిగ దాహం తీరలేదు!" అనడిగాడు!

శాంతమ్మగారు లోపల కెళ్లి గ్లాసుతో మంచినీళ్లు కన్నెంబుతో మరి కానిని తీసుకవచ్చి, అంజాయికిచ్చింది!

నీళ్లు పుక్కిలించి పూసి కానిని నీళ్లు మొహంమీద చల్లుకుని గుడ్డపెట్టి మొహం అద్దుకున్నాడు!

ఎండి బిరుసెక్కి నగడ్డం. ఎప్పుడల్లాల్లో పెండిలిగెల్లా చిరుగడ్డం గరగరలాడింది.

శాంతమ్మగారు మంచం వాలుకు కూర్చుని ఆలోచనలో పడింది.

ఆయన తరవాయే అంత. నిశ్శబ్ద హోత్రుడు! పరమనిష్ఠాగరిష్ఠుడు! ఆడిన మాట తప్పటం తనకు చేతకాదన్నాడు పైగా ఆయన కాలంలో ఎందరో అగ్రకులాలవాళ్లు తలా వొక జోగంచాని కన్నెరికంపెట్టి, అదే ఘనంగా భావించుకునేవాళ్లు; మరి వాళ్ళూ పెళ్ళిళ్ళు చేసుకుని, పెళ్లాలతో కాపరంచేస్తూనే వున్నారు పిల్లలు పుట్టారు మూడ పూపులూ ఆరు కాయల్లా వాళ్ళలోగిళ్లు వర్ధిల్లుతున్నాయి. అన్నీ కళ్లారచూసి, లోకాన్ని దానితరవాని జీర్ణించుకోగలిగానసే ఓ నమ్మకం ఆయన శరీరంలో ఓభాగమైంది

నల్లగా పోతపోసిన వినాయకుడిమల్లే వున్నా మాటల్లో ఓ తీవ్రతణం, గాంభీర్యం ఆప్యాయత వుండేవి

రమణయ్యగారు మారు మాట్లాడలా. శాంత రాఘవయ్యగారి అర్ధాంగి అయింది అరిత్రిగా.

శాంత పెండ్లయిన కొద్దికాలంలోనే రమణయ్యగారి తండ్రి పరమపదించటంతో ఆయన పనులకు కూడా బాధ్యత వహించాల్సి వచ్చింది రమణయ్యగారు. ఆస్తికి గాక.

అంజాయికివన్నీ తెలుసు. 'శాంతమ్మకు కనేదో కష్టపడుతుంటే, రమణయ్య నృయ్య చూస్తు వూరుకున్నాడుమామా' అన్న ఆక్రోశంతప్ప మరో తలంపు రాదు! లేదు!" అని వాడికి తెలియంది కాదు.

"ఏరా! నువ్వా ఎవరో అనుకున్నాను ....." రాఘవయ్య రావటంతో అంజాయి లేచికూర్చుని

"అవునుబాబు!" అనన్నాడు!

రాఘవయ్యగారెళ్లి వచ్చేమంచం వాల్చుకుని, 'ఊ ఏంసంగతులు? అంకాబావున్నారా?" అని ప్రశ్నించాడు

అంజాయి నోరు విప్పేలోగానే, శాంతమ్మ కాఫీ గ్లాసుల్తో సహా వచ్చి "పెళ్లిట"అని చెప్పింది. భర్తకు గ్లాసు అందిస్తూ.

"ఎవరిది?"

"సుభద్రమ్మగారిదొండి..... ఆ అక్కడ పెట్టండమ్మా" అంజాయి కాఫీ గ్లాసందుకుని రెండుగుటక లేశాడు!

"అయితే ఓనెల తీరని సందడి, తిన్నంత పెళ్ళి భోజనమన్నమాట!"

భర్త మాటలకు శాంతమ్మ మూతి వంకరగా తిప్పింది.

"మొన్నొచ్చిచూసెళ్లిన అబ్బాయే నట్రా పెళ్ళికొడుకు!"

"మీకంతెలుసు?" శాంతఆశ్చర్యంగా చూసింది మొగుణ్ణి.

గ్లాసు క్రింద పెట్టి, పెదాలు తుడుచుకుని, అదేనే, మొన్నిమధ్య బావ వేసుగుంటూర్లో కలిసినప్పుడు చెప్పాడు. రేపొస్తారు రాబావాఅంటే నేనూ వెళ్లా. పిల్లాడు, తల్లి, కెళ్లెలు, పిల్లాడి మేనమామా వచ్చి చూసెళ్లారు! చెప్పానుకున్నా!" అని చెబుతుంటే శాంతమ్మ కళ్లు, ఆశ్చర్యంతో విప్పారినయ్ ఆశ్చర్యంతో.

ఇంతకాలం, తన చెవిన ఆ మాట పడవేయనందుకు కోపమొచ్చి, కళ్లు చిరుకోపంతో అరుదారుణాలయిబాయి,

'కట్నమెంతిస్తున్నారా?.

"ఎంతిస్తే ఏం? మీ కొరిగిందా! మీ వొళ్లా పండిదా నిగ్గు లేకపోతే సరి! 'కట్నమెంతా!' అంటూ పల్లికిలిస్తున్నాడు" శాంత వెక్కిరింపు మాటలకు, కోపానికి రాఘవయ్య మామూలుగా చూసి, పూరుకున్నాడు.

కాఫీ త్రాగిన గ్లాసు తీసుకుని, నడుక్కుంటూ శాంత లోపలికెళ్లంగానే:

"దీని కసలు ఏం తెలియదురా! సుభద్ర నివ్వలేదు. తన్ను సరిగ్గా చూడటం లేదన్న ధ్యాస తప్ప, మరో ఆలోచనేలేదు! మరి మా వాడు చదవక ఆపాయె. ఉద్యోగమూ చెయ్యడాయె. ఆస్తిపాస్తులేమో హారతి కర్పూరంలా అయిపోయె. ఎలా యిస్తారా నువ్వు చెప్పు!"

రాఘవయ్య మా తెలిసినవాడనుకున్నాడు అంజాయి ఆ మాటల తీరు చూసి;

"నిజాం బాబు! అనన్నాడు!

"నాకు మటుకు మనసులో లేదూ! సుభద్రదనిస్తే మా వాడికి చేసుకోవాలని. ఎన్నో కోరికలుంటాయి! అయితే ఎం? బుద్ధులు భూములేలుటుంటే, రాత గాడిదలుగానినయట!అట్లాగే మన బంగారం మంచిదైతే లేవేముంది."

తెలిసినోరు తమకు సెప్పేపాట వాణ్ణిగా దుండి. అయినా అడిగి చూడాల్సింది!"

"ఎందుకు? మాట పోవటం తప్ప ప్రయోజనం లేదురా. అయినా మూర్తి వున్నాడుగా, ఆ మ్మాయిని చేసుకుంటాడేమో అడుగుతాను" రాఘవయ్య చుట్ట ముట్టించి, పొగ వదులుతూ, దూలంకేసి చూడ సాగాడు.

మూర్తి అంటే రమణయ్య మూడో కొడుకు. బి. ఏ. ప్యాసై హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు.

అంజాయి బయటకు చూసి, ఎండ తగ్గు ముఖం పట్టినట్లు గమనించాడు. "బాబూ! ఏట్రా నీళ్లేపాటి వున్నాయేంటి బాబు? " అని ప్రశ్నించాడు.

"ఎందుకు? "

"పటవతల పిలుపు కెత్తున్నా బాబూ! మిమ్మల్ని గూడా తయారులో వుండమని సెప్పమన్నారు. రేపెళ్లుండిలో బాబుగోరో, అజ్జాయిగోరో వత్తారనుకుంటా."

రాఘవయ్య ఋణం మాట్లాడలా.

"చూడు అనంతం: బౌద్ధమతం ఈ దేశానికి.... దేశంవల్ల బౌద్ధమతానికి.... ఏంజరిగినా జరక్కపోయినా ఒక్కమంచి గుణం మాత్రం బౌద్ధమతం నుంచి మన దేశం నేర్చుకోవాలి!"

అనంతం 'ఏమిటో' అని అడగాలా! అయినా కేశవులు తన ధోరణి మానుకోలా!

'బౌద్ధమతస్థుల్లో చాలామంది బ్రహ్మచారులుండే వాళ్లట! ఆ సన్యాసులు సన్యాసినులు పెళ్ళిమానేసి తమ జీవితాలనన్నింటిని దేశసేవలో వినియోగించేవారుట. దానివల్ల ఫలితాలేమిటో తెలుసా, జనాభా పెరక్క పోవటం ఒకటి. ప్రజల్లో సాంఘిక సేవలోని అత్యున్నతమశక్తి గ్రహించి సంఘ సేవకులుగా బౌద్ధాన్ని ఆ సన్యాసులను ఆదరించటం మరోటి కానీ ఏం లాభం మనవాళ్లు దాన్ని తన్ని తరిమేశారు బౌద్ధంగూడ - రాజకీయాల్లో, దొంగతనంగా వాళ్ళల్లో వాళ్లు అక్రమ కామచర్యకు ఉపక్రమించటంలో పాడయిందనుకో,"

"అబ్బ అన్నం తినరాపోది." అనంతలక్ష్మి విసుక్కుని మళ్ళీ పుస్తకంలో ప్రవేశించింది

కేశవులుకు. అనంతం మీద కోపమొచ్చింది. తనలాంటి 'సోషలిస్టు'లకు ఈసంఘం నిలవచోటు గాదనుకున్నాడు రబదబా అన్నం తినసాగాడు.

అనంతలక్ష్మి మొహంలో భయం, ఆందోళన, కదలసాగాయి; కిరసనాయిలు దీపం ఏకాగ్రతగా ఎలుగుతున్నది. ఎలకలు రెండు సరసాలాడుకుంటూవచ్చి, గిన్నెమూత మీదగా పరుగెత్తి, దాన్ని పడేసి చక్కా పోయినయ్!

అనంతలక్ష్మి 'హంతకుడ్ని' చూసినట్లు భయంగా చూసింది గిన్నెవేపు. కానీ లేచే ప్రయత్నంలో లేదు.

"మజ్జిగ!" అన్నాడు కేశవులు!

విసుకు, ంటు లేచి, అనంతం, మజ్జిగ పోసి, ఉప్పేసి, కూర్చుంది.

"అనంతం! ఆ డిటెక్టివ్ పుస్తకాలు చదివి బుర్రపాడు చేసుకోకపోతే, పోషిలిజాన్ని గురించి చదవరాదరా!"

"నాకేం అక్కర్లా!"

"పోనీ 'చలం' మ్యూజింగ్స్ చదువూ!"

"అబ్బల్బ! ఏమిట్రా నీ గోల!"

రాత్రి నే వచ్చేవరికి "హంతకుడు వరారీ! అంటూ కలవరిస్తున్నావ్! రాజయ్య, మస్తాన్, ఆరోగ్యం బిత్తరపొయ్యారు!"

"నిజంగానా!" అనంతలక్ష్మి ఆశ్చర్యంగా అడిగింది. టపటపాకళ్లు అర్పుతూ!

"ఆహా! ఇట్లాగే కొన్నాళ్లయితే రాత్రిళ్లు నంజాగారం చెయ్యాల్సిందే!"

"పర్లే"

కేశవులు, దొడ్లోకెళ్లి చెయ్యి కడుక్కు వోచ్చాడు! మధ్య గదిలో దీపం లేదు.

"దీపం పట్రా? ఈ గదిలో దీపం పోయిందీ!" అని అనంతాన్ని కేకేసి, గదిలో అడుగు పెట్టేంతలో, శాంతమ్మగా భరాగా ఎదురయి, వంటింటోకి వెళ్ళింది.

తండ్రి చుట్టము ముట్టించుకుంటుంటే, ఆవెలుతుర్లో చేతులు వణకటం. మొహం మీద చెమట కనుపించాయి కేశవులకు!

మాట్లాడకుండా, చెప్పు లేసుకుని, చొక్కా తీసుకు వీధిన బడ్డాడు!

నడుతూనే అనారోగ్యంగా, లివర్ తోటి, కళ్లు కనబడక. పూచల్లే పుట్టి, అర్నెల్లు. తల్లిని ఆమె ఆరోగ్యాన్నీ హరించి చచ్చిన శిశువు జ్ఞాపకం వచ్చాడెందుకో కేశవులకు! బ్రతికుంటే ఆశిశువుకు సంవత్సరమూ, కేశవులుకు తమ్ముడునూ!

"మనుషులు కోతులోంచి రావటమే గాక, కుక్క బుద్ధిని గూడవెంట తెచ్చుకున్నారు" అనుకున్నాడు. కేశవులు!

మూర్తి ఆఫీసులో వుండంగా, తండ్రి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. పైకు ముందుకు వెట్టి, కవరు చించాడు. పెళ్లి శుభ లేఖతో తండ్రి వ్రాసిన ఉత్తరము వున్నాయందులో.

సుభద్ర పెళ్లి!

తండ్రి వ్రాసిన ఉత్తరం విప్పి చదివాడు. సుభద్రకు వివాహం నిశ్చయింపబడింది! పిలియనంత త్వరలో బయలుదేరి రావాల్సింది అని రమణయ్యగారు వ్రాశారు!

అప్పుడే సుభద్ర పెళ్లి!

మూర్తికి సంతోషమూ, ఆశ్చర్యమేసింది! ఆనందంగా నవ్వుకున్నాడు! కవరు మడిచి డ్రాయర్లో పడేస్తుంటే, లీల అడిగింది!

"ఏమిటో అది"

"పెళ్లి."

"ఎవరికి"

"నాకే"

లీల వాలుచూపుల్తో కోపంగాచూసి మూతి అడ్డంగా తిప్పింది. తలొంచుకు వ్రాసుకోసాగింది.

మూర్తి నవ్వుకున్నాడు! ఆ వెంటనే గ్రహించుకున్నాడు ఎదురుగ్గా సూపర్నెంటు, కళ్లజోడు కళ్లల్లోనిభావాన్ని! ఐదుబాగానే, పైలుపరేసి, పెన్ జేబులో పెట్టుకు లేచినిలబడ్డాడు!

అంకా యింకా పనిలో ముణిగి ఐదు అయిందన్నమాటే మర్చిపోయి బుద్ధి మంతుల్లా పైళ్లలో పరిశోధన కొనసాగిస్తున్నారు.

"పిళ్ళకు యిదే స్వర్గం కాబోలనుకున్నాడు" మూర్తి, బయలుదేరిపయట కొస్తుంటే సూపర్నెంటు పిలిచాడు వెళ్ళాడు మూర్తి!

"ఏం అప్పుడే వెళ్తున్నావ?"

"పనుందండి!"

"మాకులేవూపన్లు!"

మూర్తికి జవాబు చెప్పాలని వుంది

(మిగతా 6 వ పేజీలో)

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన అధికార నివాసంలో బాయ్ స్కౌట్స్‌తో ముచ్చటిస్తున్న దృశ్యం

టెలిగ్రాఫ్ నిర్మాత శామ్యూల్ మోర్స్

(8వ పేజీ తరువాయి)

టానికి స్వీకరించారు.

అక్కడ నాలుగేళ్లు చదివిన తరువాత మోర్స్ పదేహేనో పెద్ద ఆశలు పెట్టుకొని గొప్ప ఆశయాలతో స్వదేశానికి తిరిగి వచ్చారు. అయితే తాను సాధన చేస్తున్న కళకీ, తన వరిసరాలలో వాస్తవంగా ఉన్నదానికీ పొంతనలేదని అనతి కాలంలోనే గుర్తించాడు డబ్బు అవసరంవల్ల వెంటనే అమ్ముడుపోయే చిత్రలేఖనాలకు పూనుకున్నాడు. అయితే అతనిలో ఏదో బాధ వేధిస్తున్నది. తన దేయవలసిందేదో చేయటం లేదనుకుంటూ మనసులో మథన పడుతున్నాడు. తన సృజనాత్మక ప్రతిభకు రాణింపు, పరిగణన సాధించాలన్న ఆశా భావంతో మళ్లీ 1829లో ఐరోపా వెళ్లాడు.

తిరిగి 1832లో స్వదేశానికి వెళ్లాలని నిశ్చయించుకొన్నాడు. ఈ తిరుగు ప్రయాణం అతని జీవితగతిలోనే మారు తెచ్చింది. తాను ప్రయాణం చేస్తున్న నౌకలో ఒక యువ వదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞునితో పరిచయమైంది. ఒక తీగెలో ఇటునుంచి అటు విద్యుచ్ఛక్తిని క్షణంలో ప్రవహింపచేలా చేయవచ్చునని ప్రసంగశాస్త్రి అతడు మోర్స్‌తో అన్నాడు. "అట్లా అయితే మన భావాలను విద్యుచ్ఛక్తిద్వారా ఈ లోకంలో ఒక చోటునుంచి మరొకచోటికి ఎందుకు పంపకూడదబ్బా! అన్నాడు మోర్స్.

అంతే. అక్కడికక్కడే బొమ్మలు గీసి, తోచిన విషయాలు కాగితం మీద వ్రాసుకోవటం మొదలు పెట్టాడు. దానితో అతని భావి జీవితపు కొత్త పంత ప్రారంభమైంది. విద్యుత్ టెలిగ్రాఫ్‌ను సృష్టించటం సాధ్య మేమో చూడాలని కొన్నాడు.

ఇంటికిరేరాడు. కానీ చేతిలో డబ్బు లేదు. కొత్తగాన్యూయార్కు నగరంలో ఏర్పాటయిన యూనివర్సిటీలో కళల శాఖ ముఖ్య అధ్యాపకుడుగా చేరారు. అయినా జీతం పెద్దగా ఇవ్వరు. ప్రయివేటు విద్యార్థులు ఇవ్వగలిగినంతే తనకు వస్తుంది. తీరిక దొరికి నప్పుడెల్లా రసాయన శాస్త్ర అధ్యాయం చేశాడు. లెక్ట్రో - మేగ్నెటిక్స్ (విద్యుదయస్కాంత శాస్త్రం)లో తోటి అధ్యాపకులొకరి సహాయం పొందాడు.

ఈ కాలంలో మోర్స్ శ్రమపడుతున్నాడు. జీవితంలో కష్టాలు ఎదురైనాయి. భార్య మరణించింది. పిల్లల్ని అయినవాళ్ళ ఇళ్లల్లో తలొకచోట ఉంచాల్సి వచ్చింది. తన ప్రయోగాలకి కావలసిన వస్తువులు కొనటానికి అతని వద్ద డబ్బు లేదు. తనకు కావలసిన ఉక్కు తీగె అప్పుడొకముక్క ఇప్పుడొక ముక్క కొనుక్కుంటుండేవాడు. వాటిని అతికి నూలు దారంతో కొంచెం కొంచెంగా చుట్టేవాడు. అయినా అతని పట్టుదలమాత్రం సడలిపోలేదు 1835లో కష్టాలన్నిటినీ గడచి తన తొలి ఎలెక్ట్రో మేగ్నెటిక్ టెలిగ్రాఫ్ - సాధనాన్ని రూపొందించాడు.

ఆ తరువాత మరి రెండేళ్లు ప్రయోగాలు చేసి దానికి తుది రూపం తెచ్చాడు 1887లో న్యూయార్కు యూనివర్సిటీలో తన ఈ సాధనాన్ని అందరికీ పని చేయించి చూపాడు. ఇక్కడొక యువ విద్యార్థిని కలుసుకోవటం జరిగింది. ఆ విద్యార్థి పేరు ఆల్ఫ్రెడ్ వేల్. ఆతని తండ్రిదొక ఫౌండ్రీఉంది. అతను మోర్స్ ప్రయోగానికి కొంత డబ్బు పెట్టడానికి ఇష్టపడ్డాడు వేల్ నిపుణుడైన మెకానిక్. అతనికి కాళ్లూనా ఉంది. అందుచేత మోర్స్ తన సాధనాన్ని మరింత సుళువుగా, సమర్థవంతంగా తయారు చేయటానికి తోడ్పడింది.

వాషింగ్టన్, బాల్టిమోర్ నగరాల మధ్య టెలిగ్రాఫ్ తీగెల నిర్మాణానికి డబ్బు మంజూరు చేయవలసిందిగా 1838 లో మోర్స్ అమెరికా కాంగ్రెసు హౌస్ మెంటుని అర్థించాడు. కాంగ్రెస్ నిరాకరించింది నిరాశ చెందాడు. నుళ్లా ఐరోపా వెళ్లాడు. ఇంగ్లండులోనో, ఫ్రాన్సులోనో తన సాధనాన్ని పేటెంటు చేయించగలనన్న ఆశతో బయలుదేరాడు అక్కడకూడా మరి కొందరు ఇట్లానే టెలిగ్రాఫ్ గురించి ప్రయోగాలు చేస్తున్నారని విన్నాడు. అయితే మిగతా వారిని తన దానంత మేలైనవి కావని కూడా తెలుసుకొన్నాడు. మొత్తంమీద మళ్లా స్వదేశానికి తిరిగి వచ్చాడు.

మళ్లా అమెరికా ప్రభుత్వ సహాయం కోసం ప్రయత్నించాడు. వాళ్లేళ్లు సత్ఫలమైన తరువాత చివరికి ఎలాగైతే నేమి కాంగ్రెస్ ఒక బిల్లు ఆమోదించింది. 30,000 డాలర్లు మంజూరు చేసింది.

చివరికి, 1844 మే 24న వాషింగ్టన్ నుంచి మోర్స్ "వాట్ గాడ్ హాత్ వ్రాట్" (దైవం చేసినవని) అనే సందేశాన్ని బాల్టిమోర్‌కి పంపాడు. తుదాలమీద అదే సందేశాన్ని వేల్ తిరిగి బాల్టిమోర్ నుంచి వాషింగ్టన్‌కి పంపాడు. ఈ రెండు నగరాల మధ్య దూరం 40 మైళ్లు.

ఆ తరువాత అనతి కాలంలోనే అమెరికా దేశం అంతటా టెలిగ్రాఫ్ స్తంభాలు వేయబడ్డాయి నగరాలకీ పట్టణాలకీ మధ్య తీగెలతో లంకె కలిపారు. వార్తా పత్రికలవారు, రైల్వేలవారు, వ్యాపారులు ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకో మొదలు పెట్టారు.

పదేళ్లు తిరగక ముందే అనేక దేశాలలో మోర్స్ టెలిగ్రాఫ్ సౌకర్యం వెలిసింది. 1850 లో ఇంగ్లండు, ఫ్రాన్సుల మధ్య సముద్రపు అడుగు నుంచి కేబులు వేశారు. 1872 లో అంటే మోర్స్ ఇక ఆరేళ్ళకు మరణిస్తాడనగా, అట్లాంటిక్ మహాసముద్రంలో గుండా కేబుల్ వేయటం పూర్తయింది.

ఈనాడు ప్రపంచంలో కోట్ల సంఖ్యలో తంతి సందేశాలు వస్తూపోతూ ఉంటాయి ఇప్పుడుఆటోమేటిక్ ప్రింటింగ్ టెలిగ్రాఫ్, టెలిప్రింటింగ్ వచ్చింది అయినా ప్రపంచంలో ఇంగ్లాండు ప్రదేశాలలో ఆనాటి మోర్సా పద్ధతి టెలిగ్రాఫ్ ఉపయోగంగా ఉంది.

పారిశ్రామిక వాడలు

(8వ పేజీ తరువాయి)

కులు పనిచేస్తున్నారనీ, పాలుకు 20 కోట్ల రూపాయల విలువగల వరుకులు తయారుచేస్తున్నారనీ తెలుస్తున్నది. వర్తమాన ప్రణాళికలో మరో 300 కొత్త పారిశ్రామిక వాడలు నెలకొల్పనున్నారు.

సౌకర్యాలు

నీరు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలుగలిగి, ఫ్యాక్టరీ చట్టం నిబంధనలకు అనుగుణంగల ప్రణాళికా బద్ధమైన ఫ్యాక్టరీ వసతులు కల్పించడమే పారిశ్రామికవాడలు కల్పించే ప్రధాన సౌకర్యం. రైల్వే సైడింగులు, క్యాంటీనులు, ప్రథమచికిత్సా కేంద్రాలు, బ్యాంకులు, తంతిపాలా ఆఫీసులు, టెలిఫోనులు మొదలైన సౌకర్యాలు అనేక పారిశ్రామిక వాడలలో కల్పించారు.

రాష్ట్రప్రభుత్వాలు, ఋణసహాయక సంస్థలనుంచి రుణాలు లభించడం, అద్దె కొనుగోలు పద్ధతిమీద యంత్రపరికరాలు సప్లై అన్ని చిన్నతరహా పరిశ్రమలకు లభిస్తుంది. అయితే పారిశ్రామిక వాడలకు ప్రత్యేక ప్రాధాన్యం వుంది.

పారిశ్రామికవాడలంటే రకరకాల వాణ్ణాల సముదాయంకాదు, ఆపారిశ్రామికవాడలు పరిశ్రమలు నెలకొల్పిన వారి మధ్య అవి సహకార భావాన్ని పెంపొందిస్తాయి. క్రమేణా వారంతా కలిసి ఉమ్మడిగా రవాణా సర్వీసునూ, సంరక్షణ, మరమ్మతు కేంద్రాలనూ, ముడిపదార్థాల, తయారీవస్తువుల డిపోలను ఏర్పరచుకోగలరని ఆశ.

పారిశ్రామిక వాడల ఆర్థిక సహాయ పథకంక్రింద ఆవాడల స్థావనకయ్యేఖర్చు వంతనూ కేంద్రప్రభుత్వమే రాష్ట్రప్రభుత్వాలకుఅప్పగాయిస్తుంది స్థలంసేకరణ, భవనాల నిర్మాణం—వీటికయ్యే మొత్తం 20 ఏళ్ళలో తీర్చే అప్పుగా యివ్వబడుతుంది. విద్యుత్సౌకర్యకల్పన, నీటి సరఫరా—యిందు కవసరమయ్యే పెట్టుబడి 30 ఏళ్ళలో తీర్చే అప్పుగా యివ్వబడుతుంది. వీటితోడు ప్లాన్లూ, అంచనాల తయారీకి అవసరమయ్యే సొమ్ము రాష్ట్రప్రభుత్వాలకు గ్రాంటుగాయివ్వబడుతుంది.

పారిశ్రామికవాడలలో ఫ్యాక్టరీలు ఏర్పరుచుకున్న లఘుపారిశ్రామికదార్లకు, ఆఫ్యాక్టరీల అద్దెతగ్గించేందుకు పిలుగా ప్రభుత్వం అయిదేళ్ళవరకూ సబ్సిడీ యిస్తుందికూడా లఘు పారిశ్రామికదార్లకు యిది ప్రోత్సాహదాయకమైన విషయం.

ప్రైవేటు పారిశ్రామిక వాడలు

లఘు పారిశ్రామికదార్ల సహకార సంఘాలూ, లేదా ప్రైవేటు పారిశ్రామిక సంస్థలూ వ్యయంగా ప్రైవేటుపారిశ్రామికవాడలు ఏర్పరుచుకు వేందుకుఒక పథకం రూపొందించబడింది. ఈ పథకం క్రింద, పారిశ్రామిక సహకార సంఘాలయితే, అవి వసూలుచేసిన వాటా ధనానికి అయిదారు రెట్లు పెట్టుబడి. ప్రైవేటు పారిశ్రామిక వ్యాపార సంస్థలయితే, వాటి వాటా ధనానికి మూడు నాలుగు రెట్లు పెట్టుబడి బ్యాంకులవంటి పరపతి సంస్థలు అందజేస్తాయి. ఈఅప్పును ఏడు నుంచి పదేళ్ళలోగా తీర్చవలసి వుంది. ఈఅప్పుకు వడ్డీరేటు స్వల్పంగానే ఉంటుంది. ఇట్టిపారిశ్రామిక సహకార సంఘాలనూ, పారిశ్రామిక వ్యాపార సంస్థలనూ నెలకొల్పేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యిదివరకే చర్యలు తీసుకున్నాయి.

పారిశ్రామికవాడల స్థావన నిమిత్తం ఏర్పడిన సహకార సంఘాలకూ, ప్రైవేటు వ్యాపారసంస్థలకూ అప్పులివ్వడానికి భారత జీవితబీమా సంస్థ కూడా అంగీకరించింది.

శారీరశ్రమలకు అనుబంధంగా పని చేస్తూ, వాటికి కొన్నిరకాల విడి పని ముట్లను ఉత్పత్తిచేసేందుకు ప్రత్యేక పారిశ్రామికవాడలను ఏర్పాటుచేయాలనికూడా తలపెట్టబడింది.

తృతీయపంచవర్ష ప్రణాళికాలంలో యిట్టి ప్రత్యేక పారిశ్రామిక వాడలను నెలకొల్పేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుడే చర్యలు తీసుకున్నాయి.

మోటారుకార్ల భాగాల తయారీకి గాను మహారాష్ట్రప్రభుత్వం పొంచాయికి సమీపాన యిట్టి ప్రత్యేక పారిశ్రామిక వాడను నెలకొల్ప తలపెట్టింది. ఇందుకై కళ్యాణ్‌కు సమీపాన 150ఎకరాల విస్తీర్ణంగల స్థలాన్ని ఎంచుకున్నారు కూడా. లఘుఇంజనీరింగ్ పరిశ్రమకు విడిభాగాలుఉత్పత్తి చేసేందుకు నాగపూర్‌కు సమీపాన మరో పారిశ్రామికవాడను నెలకొల్పుతున్నారు.

మోటారుకార్ల పరిశ్రమకు విడిభాగాలు తయారుచేసే సరఫరా చేసేందుకు బరోడాకు సమీపాన ఒక పారిశ్రామిక వాడను నెలకొల్పాలని గుజరాత్ ప్రభుత్వం తలపెట్టింది.

తోలువస్తువుల తయారీకి ఒక ప్రత్యేక పారిశ్రామిక వాడను నెలకొల్పాలని మద్రాసు ప్రభుత్వం సంకల్పించింది.

విశ్వవిద్యాలయ విద్యార్థులకు అనుభవపూర్వక శిక్షణ గరిపేందుకు [illegible] విశ్వవిద్యాలయాలపరిధి ఉన్నత విద్యా సంస్థల సమీపంలోనూ [illegible] వాడలను నెలకొల్పాలని నిర్ణయించబడిందిఅప్పుడేరూర్కీ విశ్వవిద్యాలయం ఆవరణలో ఇట్టిపారిశ్రామికవాడ [illegible] నెలకొల్పబడింది.